19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 01 ఏప్రిల్ 2025 పేజీలు : 8

### రాష్ట్ర రహదారి మరమ్మతు పనులను

## పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**-అధికారుల పర్యవేక్షణలో పనులు నిర్వహించాలని ఆదేశం**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 31 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర రహదారి మరమ్మతు పనులను సోమవారం ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్ కుమార్ తనిఖీ చేశారు. ధర్మారం మండల పర్యటన ముగించుకొని ధర్మపురి వెళ్తున్న ఆయన వెల్గటూర్ వద్ద జరుగు తున్న రోడ్డు పనుల వద్ద ఆగి పనితీరును పరిశీలించారు. అక్కడినుండే చరవాణి ద్వారా సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులతో మాట్లాడుతూ రాయపట్నం నుండి రాజారాంప ల్లి వరకు ప్రధాన రహదారి పై గుంతలు ఏర్పడి తరుచుగా వాహన ప్రమాదాలు జరుగు తున్నాయని ఇలాంటి ప్రమా దాలు జరుగకుండా రోడ్డు వేయ డంలో నాణ్యతలు పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థా యిలో ఉండి రోడ్డు మరమ్మత్తు పనులను పర్యవేక్షించాలని -2లో



# అప్‌గ్రేడ్ కానున్న పోలీస్ స్టేషన్లు





**-ఎస్ఐల స్థానంలో సీఐలు**

**-జిల్లాలో పెరగనున్న ఇన్స్పెక్టర్ పోస్టులు**

**-కోరుట్ల సబ్ డివిజన్ లేనట్లే కొత్త మండలాలకు.. పోలీస్ స్టేషన్లు**

**జగిత్యాల ప్రతినిధి, మార్చి 31 :** శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం రాష్ట్రం లోని పోలీస్ స్టేషన్లను అప్గ్రేడ్ చేయడానికి ప్రణాళిక రూపొందించుకొని ముందడుగు వేస్తుండడంతో జగిత్యాల జిల్లాలో నూతనంగా ఏర్పాటైన రెండు కొత్త మండలాలతో పాటు పలు ఎస్ హెచ్ఎ పోస్టులు అప్ గ్రేడ్ కానున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో దీనిని అమలు చేయడానికి రాష్ట్ర హెూంశాఖ, ఆర్థిక శాఖకు ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తుంది. జగిత్యాల జిల్లాలో కొత్తగా ఏర్పాటైన ఎండపల్లి, భీమారం మండలాల్లో కొత్తగా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఎండపల్లి మండల ప్రజలు ఉమ్మడి వెల్గటూర్ మండల అందించిన వెల్గటూర్, భీమారం మండల ప్రజలు ఉమ్మడి మండలం అయిన మేడపల్లి పోలీస్ స్టేషన్లలో ఆ శాఖల సేవలు పొందుతున్నారు. ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి రెవెన్యూ డివిజన్లు ఉండి, జగిత్యాల, మెట్పల్లి డిఎస్పీలు ఉన్నారు. కాగా జగిత్యాల టౌన్, జగిత్యాల రూరల్, ధర్మపురి, మల్యాల, కోరుట్ల, మెట్పల్లి సర్కిల్ కేంద్రాలు -2లో




## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**-శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే డా. సంజయ్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత**





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 31:** జగిత్యాల పట్టణంలో సోమవారం ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుక లను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గా మైదానంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరుల ప్రార్థనల అనంతరం మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముస్లిం సోదరులను కలుసుకొని పండగ శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట మాజీ కౌన్సిలర్స్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్...**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఈద్గా మైదానంలో రంజాన్ ప్రార్థనల అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముస్లిం మైనార్టీ సోదరులను ఆలింగనం చేసుకుని పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు -2లో

## నింగికేగిసిన "అరుణతార"

**-చత్తీస్ గడ్ ఎన్ కౌంటర్‌లో మహిళా మావోయిస్టు నాయకురాలి మృతి**





**చురకలు ప్రత్యేక ప్రతి నిధి :** చత్తీస్ గడ్ లో ఈరోజు ఉదయం జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించారు.ఎన్ కౌంటర్ మృతురాలి గుర్తింపు ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మహిళా మావోయిస్టు గుర్తింపు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు. చైతుది వరంగల్ జిల్లా కడవెండి గ్రామం ఆమె 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు.మృతురాలి స్వస్థలం వరంగల్ జిల్లా కడ వెండి నివాసి ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతి దండకారణ్యం లో ఒకవైపు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తూ తన రచన ద్వారా అమరవీరుల త్యాగాలను కీర్తిస్తూ ప్రజలను చైతన్యవంతం చేస్తూ ఉన్నత చదువులు చదివిన ఒక విద్యావంతురాలు అమరత్వం పొందడం చాలామంది విప్లవ సానుభూతిపరులను, మేధావులను కలవరపరుస్తుంది. న్యాయ విద్య అభ్యసించిన తదుపరి , తిరుపతి లో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, అటు మహిళా సంఘం లో కీలకంగా పనిచేస్తూ రేణుకవ చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లిన రేణుక మరణం వరకు 35 ఏళ్ల క్రితం పార్టీలోకి వెళ్లిన చైతు విప్లవోద్యమంలో కొనసాగుతూ స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు -2లో

## పదవి విరమణ పొందిన ఉద్యోగికి శుభాకాంక్షల వెల్లువ




**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 31 :** గొల్లపల్లి మండలం చిల్వకూడురు గ్రామ పశువైద్య సబ్ సెంటర్లో పని చేస్తున్న వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ మధుమోహన్ సోమవారం పదవి విరమణ పొందగా ఆయనను పలు సంఘాల సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుమోహనన్ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుకూరి పూర్ణచందర్, నాగేందర్ రెడ్డి, గరిగంట రవి. ఏలిగేటి రవీందర్, రాజ్కుమార్, ఆనంద్, నాగేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునికి సన్మానం



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 31 :** జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షునిగా ఇటీవలే నియమితులైన నాయిని సురేష్ గౌడ్ను సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి నాయకులు కొమిరెడ్డి కరంచంద్ శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, సింగని మారుతి, న్యాయవాది సురభి అశోక్, పోల్కం శివ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రహదారి మరమ్మతు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**మొదటి పేజీ తరువాయి....**కోరారు.4 కోట్ల వ్యయం తో చేపడుతున్నట్లు, తాను ప్రతి నిత్యం ఇదే రోడ్డుపై ప్రయాణించడం జరుగుతుందని, పనుల్లో నాణ్యత లోపించ కుండా సంబం ధిత అధికారుల పర్యవేక్షణలో, ప్రజలకు ఇబ్బంది కలుగకుండా మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**మొదటి పేజీ తరువాయి....** తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, ఆడువాల జ్యోతి లక్ష్మణ్,గోలి శ్రీనివాస్, కృదసు నాగయ్యా,బాలే శంకర్,పంబాల రాంకుమార్,దుమాల రాజ్ కుమార్, శరత్ రావు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అత్యంత పవిత్రమైన కఠోర దీక్షకు నిదర్శనం రంజాన్ మాసం

### -తెలంగాణ ఐటి మంత్రి శ్రీధర్ బాబు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 31:** : అత్యంత పవిత్రమైన కఠోర దీక్షకు నిదర్శనం రంజాన్ మాసమని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సోమవారం ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ పురస్కరించుకొని మంథని నియోజక వర్గం కాటారం మండలం మంత్రి స్వగ్రామమైన ధన్వాడలో ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మైనార్టీ నాయకులు మంత్రి శ్రీధర్ బాబును ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మైనార్టీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యమని ఆయన తెలిపారు. మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా మైనారిటీల సంక్షేమం దిశగా కార్యచరణ జరుగుతుందని ఆయన తెలిపారు.

# అప్ గ్రేడ్ కానున్న పోలీస్ స్టేషన్లు

**మొదటి పేజీ తరువాయి....**
ఉన్నాయి.జిల్లా పోలీస్ యూనిట్లో రెండు సబ్ డివిజన్లు, 6 సర్కిల్ కేంద్రాలు ఉన్నాయి. అయితే జగిత్యాల రూరల్ మండలం, సారంగాపూర్, బీర్పూర్ మండలాల పోలీస్ స్టేషన్లు కొనసాగుతుండగా అప్ గ్రేడ్ తర్వాత జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఇప్పుడు ఉన్న ఎస్ఐ స్థాయి ఎస్ హెచ్ కాకుండా ఇన్స్పెక్టర్(సీఐ) స్థాయి అధికారి ఎస్ హెచోగా అప్ గ్రేడ్ చేయనున్నారు. దీంతో జగిత్యాల రూరల్ సర్కిల్ పరిధిలోని ప్రస్తుతం ఉన్న సారంగాపూర్, బీర్పూర్, రాయికల్ మండలాల పోలీస్ స్టేషన్లతో ఉన్న జగిత్యాల రూరల్ సర్కిల్ కేంద్రంలో నుండి జగిత్యాల రూరల్ మండలానికి ఎస్ఐ స్థాయి ఎస్చ్ నుండి ఇన్స్పెక్టర్ స్థాయి ఎస్ హెచ్ఓ హోదా అప్గ్రేడ్ చేసి రూరల్ సర్కిల్ పరిధిలోని బీర్పూర్,సారంగాపూర్ పోలీస్ స్టేషన్లకు సర్కిల్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. రాయికల్ పోలీస్ స్టేషన్ను జగిత్యాల రూరల్ సర్కిల్ పరిధి నుండి తొలగించి రాయికల్ పోలీస్ స్టేషన్ను సిఐ స్థాయి అధికారి పోస్టుకు అప్గ్రేడ్ చేయనున్నారు. కోరుట్ల సర్కిల్ పరిధిలో ప్రస్తుతం కోరుట్ల పోలీస్ స్టేషన్తో పాటు కథలాపూర్, మేడిపల్లి పోలీస్ స్టేషన్లు ఉండగా,కోరుట్ల పోలీస్ స్టేషన్ ను ఎస్ఐ స్థాయి నుండి ఇన్స్పెక్టర్ స్థాయికి అప్గ్రేడ్ చేసి కథలాపూర్, మేడిపల్లి పోలీస్ స్టేషన్లతో పాటు నూతనంగా ఏర్పాటు కానున్న భీమారం పోలీస్ స్టేషనన్ను కలిపి సర్కిల్ కేంద్రంగా ఏర్పాటు చేయనున్నారు. కాగా మెట్పల్లి సర్కిల్ పరిధిలోని మెట్పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లు ఉండగా మెట్పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ స్థాయి నుండి సీఐ స్థాయికి అప్ గ్రేడ్ చేయనున్నారు. ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ పోలీస్ స్టేషన్లను కలిపి సర్కిల్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. ధర్మపురి సర్కిల్ పరిధిలోని ధర్మపురి, గొల్లపల్లి, వెల్గటూర్, బుగ్గారం పోలీస్ స్టేషన్లు ఉండగా, ధర్మపురి పోలీస్ స్టేషన్ను సీఐ స్థాయి అధికారి పోస్టుగా అప్గ్రేడ్ చేయనున్నారు.సర్కిల్ పరిధిలోని గొల్లపల్లి, వెల్గటూర్, బుగ్గారం పోలీస్ స్టేషన్లతో పాటు నూతనంగా ఏర్పాటు కానున్న ఎండపల్లి పోలీస్ స్టేషన్తో సర్కిల్ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. జగిత్యాల రూరల్, రాయికల్, ధర్మపురి, కోరుట్ల, మెట్పల్లి పోలీస్స్టేషన్లు ఎస్ఐ స్థాయి నుండి సీఐ స్థాయికి అప్ గ్రేడ్ కానుండటంతో జిల్లాలో ఐదు నుండి ఆరు సీఐ పోస్టులు పెరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న సర్కిల్ కేంద్రాల్లో అప్ గ్రేడ్ తర్వాత మార్పులు, చేర్పులు జరగనున్నాయి. అదేవిధంగా పోలీస్ స్టేషన్ల సంఖ్య, సీఐ సంఖ్య ప్రస్తుతం ఉన్న పోస్టులకు రెట్టింపు కానున్నాయి. పోలీస్ స్టేషన్ల అప్ గ్రేడ్ తో పాటు కొత్త పోలీస్ స్టేషన్ల పోస్టులపై హోంశాఖ నుండి ఆర్థిక శాఖ అనుమతులకు ఫైళ్లు వెళ్లినట్లు తెల్సింది. 2025వ ఆర్థిక సంవత్సరంలో అప్గ్రేడ్ ప్రక్రియ ప్రకారం చర్యలు తీసుకోమన్నట్లు తెల్సింది.

**కోరుట్ల సబ్ డివిజన్ లేనట్లే....**

జిల్లాల ఏర్పాటు తర్వాత ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి ప్రకారం జిల్లాలో జగిత్యాల, మెట్పల్లి రెవెన్యూ డివిజన్లు ఉండగా కోరుట్లను ప్రభుత్వం రెవెన్యూ డివిజన్ ప్రకటించింది. కాని పోలీస్ శాఖ అప్ గ్రేడేషన్లో భాగంగా కోరుట్ల రెవెన్యూ డివిజన్ను పోలీస్ డివిజన్ గా గుర్తించలేదు. ఈ రెవెన్యూ డివిజను పోలీస్ శాఖ కూడా" అప్ గ్రేడ్ చేస్తే కోరుట్ల పోలీస్సబ్ డివిజన్ కూడా ఏర్పాటు కావచ్చు.

**మహిళ, ట్రాఫిక్ పిఎస్ లు లేనట్లే....**

జిల్లాల ఏర్పాటు తర్వాత జిల్లా కేంద్రాల్లో మహిళ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు అవుతాయని భావించిన జిల్లా కేంద్రంలో మహిళ పోలీస్ స్టేషన్ ఏర్పాటు గురించి ఇంకా ఏలాంటి ప్రతిపాదానాలు రూపొందించలేదని తెలుస్తుంది. జిల్లాలో జాతీయ రహదారికి అనుకొని ఉన్న కోరుట్ల, మెట్పల్లి పట్టణాల్లో తరుచుగా ప్రమాదాలు సంభవిస్తున్న, ట్రాఫిక్ పెరిగిన ఆ దిశగా కొత్తగా ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు ఇప్పట్లో లేనట్లుగా తెలుస్తుంది.

**అప్ గ్రేడ్ తో పెరుగనున్న పోస్టులు....**

జిల్లాలో పోలీస్ స్టేషన్లు ఎస్ఐ స్థాయి నుండి సీఐ స్థాయి వరకు అప్ గ్రేడ్లో పాటు, కొత్తగా పోలీస్ స్టేషన్లు ఈ ఆర్థిక సంవత్సరంలో ప్రారంభం అయితే జిల్లాకు అదనంగా ఇన్స్ పెక్టర్లు, ఎస్ఐ పోస్టులతో పాటు ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల పోస్టులతో పాటు ఇతర సిబ్బంది సంఖ్య భారీగా పెరిగే అవకాశాలున్నాయి. రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశాలు ఉన్నట్లుగా కేంద్రంగా ఆదిశగా చర్యలు చేపట్టడంతో జిల్లాలో మరికొన్ని పోలీస్ సబ్ డివిజన్లు కూడా ఏర్పాటు కావచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా పోలీస్ శాఖ అప్ గ్రేడ్ చర్యలతో జిల్లాలో రానున్న రోజుల్లో పోలీసు సేవలు మరిన్ని పెరిగే అవకాశాలున్నాయి.

# నింగికేగిసిన "అరుణతార"

**మొదటి పేజీ తరువాయి....** తెలుస్తుంది తాను దోపిడీదారుల గుండెల్లో బాకులా, అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం పీడిత ప్రజల పక్షాన నిలబడి తన చివరి శ్వాస వరకు పోరాడుతూ కార్పొరేట్ పెట్టుబడుదారుల కాపలా కుక్కలైన టువంటి ప్రభుత్వ యంత్రాంగానికి బానిసలుగా పనిచేస్తున్న సైనిక బలగాల చేతులో అమరత్వం పొందడం చాలా బాధాకరమైన విషయంగా కడవెండి గ్రామస్తులు రేణుక యొక్క గత స్మృతులు నెమరు వేసుకుంటున్నా రు.రేణుక తండ్రి సోమయ్య (సార్) ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు .తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు ఒక సోదరుడు గుమ్మడి వెల్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ, ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్ గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ ఏపూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బి బి సి(తెలుగు)లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమాచారం. గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పనిచేసే అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయిలొంగి పోయినట్లు తెలిసింది.కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామంగా,విప్లవాల ఖిల్లా గా పేరుంది. రేణుకఏచైతు మరణంతో కడవెండి గ్రామం లో విషా ద ఛాయలు నెలకొన్నాయి. కడవండి గ్రామం నుంచి వెళ్లిపోయి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదు లోని నాగారంలో ఉంటున్నట్టు సమా చారం రేణుక మృతదేహాన్ని తీసుకురావ డానికి వాళ్లు కుటుంబ సభ్యులతో కలిసి చతిస్గడ్ వెళ్తున్నట్టు తెలిసింది.

# ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ఔదార్యం

### -జిల్లా జైలులోని 450 మంది ఖైదీలకు, సిబ్బందికి ఈదుల్ ఫితర్ సందర్భంగా షీర్ ఖుర్మా, చికెన్ బిర్యానీ వితరణ






**కరీంనగర్ మార్చి 31:-** ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు, తెలంగాణ కమిటీ సభ్యుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మరోసారి ఔదార్యాన్ని చాటారు. పవిత్రమైనటువంటి రంజాన్ పండుగ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా జిల్లా జైలులోని సుమారు 450మంది ఖైదీలు, జైలు సిబ్బందికి చికెన్ బిర్యాని, షీర్ ఖుర్మా పాయసాన్ని అందజేశారు. నగరంలోని వన్ టౌన్ ఎదురుగా ఉన్న పురాతన ఈద్గాహలో ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ఆచరించిన గులాం అహ్మద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడారు. గత 22 సంవత్సరాల నుండి ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో తన సొంత ఖర్చులతో పండుగ రోజున ఖైదీలకు, సిబ్బందికి చికెన్ బిర్యాని, షీర్ ఖుర్మా అందిస్తున్నట్లు తెలిపారు. తాను చేసిన ఈ పుణ్యమంతా ఎంఐఎం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత మౌలాన అబ్దుల్ వాహెద్ ఓవైసీ, ఎంఐఎం పార్టీ మాజీ అధ్యక్షుడు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ లకు వర్తించాలని అల్లాహ్ ను ప్రార్థించారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ, ఎంఐఎం శాసనసభ పక్షనేత అక్బరుద్దీన్ ఓవైసీల కుటుంబీకుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశామన్నారు. ఎంఐఎం పార్టీ దేశవ్యాప్తంగా విస్తరించి అసదుద్దీన్ ఓవైసీ నాయకత్వాన్ని ప్రజలు బలపరచాలని కోరారు.

# కంప్యూటర్ ఇన్సిట్యూట్‌ను ప్రారంభించిన ఎంఈఓ

**చురకలు విలేకరి, బీర్ పూర్, మార్చి 31 :** బీర్ పూర్ మండలం తుంగూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ను ఆదివారం మండల విద్యాధికారి నాగభూషణం ప్రారంభించారు. ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూట్ పాకాలరాజేష్‌ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఇషా కంప్యూటర్ వారు బీర్పూర్ మండలంలోని చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో



కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ ను తుంగుర్ గ్రామంలో ప్రారంభించినట్లు తెలిపారు. చిన్న పిల్లలకు పెద్దలకు గృహిణులకు వేసవి సెలవులలో అన్ని రకాల బేసిక్ కోర్సుల నుండి అడ్వాన్స్ లెవెల్ ఏఐ టెక్నాలజీ తో కంప్యూటర్ కోర్సులు నేర్పిస్తున్నట్టు తెలిపారు. ఈ అవకాశాన్ని చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవాలని ముందుగా అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు రెండు కోర్సులు ట్రైనింగ్ ఇస్తున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలు కంప్యూటర్ కోర్సుల వివరాల కోసం 9948536956, 9502252277 నెంబర్ లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు తుంగూరు గ్రామ ప్రజలు యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్చక ఉగాది పురస్కారం అందుకున్న జైఎన్ స్వామి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 31 :** రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా ఉగాది పురస్కారానికి ఎంపికైన జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మత్తునూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అర్చకులు,తెలంగాణ రాష్ట్ర అర్చక ఉద్యోగ వెల్ఫేర్ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయ ణ స్వామి ఆదివారం హైదరాబాద్ర రవీంద్రభారతి లో ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న ఉగాది ఉత్సవ కార్యక్రమంలో అధికారుల చేతులమీదుగా అర్చకఉగాది పురస్కారాన్ని అందుకొన్నారు. పది వేల నగదు పురస్కారం తోపాటుశాలువాతో సత్కరించా రు. రాష్ట్రవ్యాప్తంగా 45 మంది ఆలయ అర్చకులను ఎంపిక చేసిన దేవాదాయ శాఖ ఎంపిక చేయగా,ఎండో మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్,అధికారులు అర్చకులను శాలువాల తో సన్మానించి,10 వేల నగదు పురస్కారాన్ని అందజేశారు. ఉగాది పురస్కార అవకాశం కల్పించిన మంత్రి కొండా సురేఖ, ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామ య్యర్,అర్చక జేఏసి అధ్యక్షులు గంగు ఉపేంద్ర శర్మ,



ఎండోమెంట్ కమిషనర్ శ్రీధర్ అసిస్టెంట్ కమీ షనర్ కృష్ణవేణికి, పురస్కార గ్రహీత అర్చకులు జక్కాపురం నారాయణస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి దుబాయ్ పర్యటన

**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , మార్చ్ 31 :** దుబాయ్ పర్యటనలో (30,31,1,) తేదీలలో దుబాయ్ లో ఉన్నా కార్మికులను గల్ఫ్ ప్రతినిధులను కలిసి గల్ఫ్ కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి దుబాయ్ పర్యటనలో ఉన్న హెడ్ ఆఫ్ లీగల్ సెల్ ప్రెమిసెస్ ఇండియన్ కమ్యూనిటీ బెనెవోలెంట్ ఫోరమ్ అండర్ ది ఏజెస్ ఆఫ్ ఇండియన్ ఎంబసీ దోహా కతర్ ఐ సి బి యఫ్ కార్య వర్గ సభ్యుడు ఖాజా నిజామోద్దీన్ బృందం, ను దుబాయ్ లో కలిసిన ప్రవాసి మిత్రలేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ వివిధ ప్రాంతాలను సందర్శించి అక్కడ ఉన్న ప్రవాస భారతీయులను కలుసుకుని వారి సమస్యల్ని, వాటి పరిష్కారం మార్గాలను అడిగి తెలుసు కున్నారు. ఈ పర్యటనలో, నాటి డబ్ల్యూ ఏ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ నవీద్ ఉన్నారు. ఖాజా నిజామోద్దీన్ మాట్లాడుతు



గల్ఫ్ కార్మికుల కోసం పని చేస్తున్న, రాజాగౌడును అభినందిచారు. దీర్ఘ కాలికంగా కాలయాపనకు గురైన గల్ఫ్ సంక్షేమం అంశం నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,గల్ఫ్ అంశాన్ని పరిగణలోకి తీసుకొని,2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 169 మందికి రూ. 8 కోట్ల 45 లక్షలు గల్ఫ్ మృతుల వారసులకు రూ. 5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియాను వారి బ్యాంకు ఖాతాల కు నేరుగా జమ చేశారు అని హెడ్ ఆఫ్ లీగల్ సెల్ ప్రెమిసెస్ ఇండియన్ కమ్యూనిటీ బెనెవోలెంట్ ఫోరమ్ అండర్ ది ఏజెస్ ఆఫ్ ఇండియన్ ఎంబసీ దోహా కతర్ ఐ సి బి యఫ్ కార్య వర్గ సభ్యుడు ఖాజా నిజామోద్దీన్ అన్నారు మన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కి అలాగే ముందునుండి ప్రత్యేక చొరవ తీసుకున్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్, ఎమ్మెల్సీ & టి పి సి సి అద్యక్షులు శ్రీ .బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, టీ జి ఎం డి సి చైర్మన్ ఈరవత్రి అనిల్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, బి మ్ వినోద్ కుమార్ టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ లకు గల్ఫ్ దేశాల్లో ఉన్న 15 లక్షల కార్మికుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఖాజా నిజామోద్దీన్ అన్నారు. ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ మాట్లాడుతూ ఇక కేంద్ర పరభుత్వం గల్ఫ్ కార్మికులకు చేయవలసిన సౌలతుల కోసం ప్రణాళిక రూపొందించాలి,కేంద్ర ప్రభుత్వం ద్వారా10 లక్షల రూపాయల విలువైన 'ప్రవాసీ భారతీయ బీమా యోజన' అనే ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని చేర్పించలి,అని అన్నారు. పెద్దన్న స్తానం రాష్ట ప్రభుత్వానిది అయితే,తండ్రి స్తానం కేంద్ర ప్రభుత్వానిది, కాబట్టి కేంద్రం ఆలోచన చేయాలి అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్,అన్నారు.

## పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి





**చురకలు విలేకరి. బీర్ పూర్ మర్చి 31 :** బీర్ పూర్ మండల్ తుంగూర్ గ్రామనికి చెందిన చెప్పాల సునీల్. మరియు సీనియర్ నాయకులు గాజుల సత్యం గారి తండ్రి. మరియు సేవ్వ శ్రీనివాస్. మరియు నరసింహుల పల్లె గ్రామానికి చెందిన జుంజురు సాగర్ కుమార్తె ఇటీవల అనారోగ్యంతో మరణించగా. మరియు కోల్వాయి గ్రామానికి. చెందిన గాజర్ల అంజన్న కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా. వారిని స్వగృహంలో కలిసి పరామర్శించినా. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు Dr. బోగ శ్రావణి వెంట నాయకులు బీర్పూర్ మండల్ అధ్యక్షులు అడెపు నర్సయ్య, బీర్పూర్ మండల్ ఇంచార్జ్ పాత రమేష్,శ్రీపతి రమేష్,మహేష్ యాదవ్,కందుకూరి లక్ష్మణ్,ఓగుల అజయ్, లింగన్న గర్శకుర్తి రమేష్.బండారి రవి,లింగన్న,శేఖర్ తదితరులున్నారు.

## యు,పి. హత్రాస్ జాతీయ హ్యాండ్‌బాల్ పోటీల్లో గౌతమి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 31 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన వంగపల్లి గౌతమి ఉత్తర ప్రదేశ్ హత్రాస్ లో ఏప్రిల్1నుండి 4 వరకు జరుగుతున్న జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు రాష్ట్ర జట్టుకు ఎంపికైంది. మార్చి 9 న హ్యాండ్బాల్ అసోసియేషన్ తెలంగాణ ఆద్వర్యంలో హైదరా బాద్ ఎల్ బి స్టేడియంలో జరిగి న సెలెక్షన్ ట్రయాల్స్ సీనియర్



ఉమెన్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీం నగర్ జిల్లా నుండి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వద్లూరి రాజేం దర్, జిట్టబోయిన శ్రీను,లు తెలి పారు. 53 వ జాతీయస్థాయి సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలలో గౌతమి పాల్గొంటుంది. ఈమె ఎంపిక పట్ల మాజీఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, ఎంఈ ఓ రామచంద్రం, మాజీ సైనికులు ముదుగంటి వెంకటరమణారెడ్డి ఓజ్జల మహేష్, ఎండి ఆఫీజ్, శ్రీను, సంయుక్త కార్యదర్శి అశోక్, సీనియర్ క్రీడాకారులు బాస మహేష్ . జైనపురం సాయికుమార్, మౌనిక, సన, ప్రజా ప్రతినిదులు, గ్రామస్తులు అభినందినలు తెలిపారు.

# వైభవంగా రామలింగేశ్వర స్వామి రథోత్సవం

**-భారీగా హాజరైన భక్తులు**

**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 31 :** గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉగాదిని పురస్కరించుకొని ఉత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ఆలయం చుట్టూ రథోత్సవం జరిపి గ్రామంలోని వేప చెట్టు వరకు నిర్వహించారు. కన్నుల పండుగగా సాగిన రథోత్సవంలో అశేషమైన భక్తులు పాల్గొని మొక్కులను చెల్లించుకున్నారు. హనుమాన్ భక్తుల కోలహలం భక్తులను ఆకట్టుకుంది. అర్ధరాత్రి వరకు రథోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మహిళా భక్తులు పాల్గొన్నారు. నేడు ఎద్దుల బండ్ల పోటీలు శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించనున్నారు. సాయంత్రం ఆలయం చుట్టూ ఎద్దుల బండ్ల ప్రదక్షణ జరగనుంది. ఉదయం నిర్వహించే ఎద్దుల బండ్ల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు.



# భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు

**-కన్నుల పండుగ ఈద్ ఉల్ ఫితర్ వేడుకలు**

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 31 :** రంజాన్ పండగ మత సామరస్యానికి, సహృద్భావానికి, కరుణ కు,దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండగానే ముస్లిం మత పెద్దలు పలువురు పేర్కొన్నారు.ఈద్-ఉల్ -పితార్( రంజాన్ ) పర్వదిన వేడుకలను సోమవారం రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల మసీదుల్లో సామూహికంగా ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు.నెల రోజుల ఉపవాస దీక్ష పూర్తికాగా రంజాన్ పర్వదినం కన్నుల పండువగా జరుగుతోంది.





ఆదివారం రాత్రి నమాజుల అనంతరం నెలవంక కనిపించడంతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసం ముగింపు సూచకంగా భావించి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొని ఆలింగనాలు చేసుకున్నారు. సామూహిక ప్రార్థల దృష్ట్యా మున్సిపల్, పోలీసు, విద్యుత్, రెవెన్యూ తదితర శాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. షామియానాలు, టెంట్లు, కార్పెట్లు, సౌండ్ సిస్టంలు, త్రాగునీటి సౌకర్యం కల్పించారు. ప్రార్థనల సమయంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. పలువురు ప్రజాప్రతినిధులు మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మున్ను, షాకీర్,ముజఫర్, మసూద్, మోభిన్,బాబా,ఖలీల్,శంశీర్, నబి సాబ్, ఇంతియాజ్, అన్సర్,షాబిర్, మోఖిద్, నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగపూర్లో ఘనంగా ఉగాది వేడుకలు

**-వేడుకలకు హాజరైన ఎంపి డికే. అరుణ**

**చురకలు విలేకరి, కొడిమ్యాల, మార్చి 31 :** తెలంగాణ కల్చరల్ సొసైటి సింగాపూర్ ఆధ్వర్యంలో ఆదివారం విశ్వవసు నామ సంవత్సర వేడుకలను సింగాపూర్లోని పోటోన్ పాసిర్లోని శ్రీ శివ దుర్గ ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్నగర్ ఎంపి డికె. అరుణ ముఖ్య అతిధిగా హజరయ్యారు. సింగాపూర్లో ఉంటున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కు చెందిన



సుమారు 300 మంది ప్రవాస భారతీయులు వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి డి.కె.అరుణ మాట్లాడుతూ సింగపూర్లో బతుకమ్మ, బోనాలు, సంక్రాంతి, ఉగాది పండుగలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే సింగాపూర్లో తెలుగు భాషను రక్షించడం, తెలుగు వారికి భాష పాఠాలు నేర్పించడం పట్ల సోసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు. ప్రధాన కార్యదర్శి రాము, కోశాధికారి వెంకటరమణ, ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్తా, సంతోష్, ఉపాధ్యక్షురాలు సునీతరెడ్డి, సభ్యులు కాసాల శ్రీనివాసరావు, బోడ్ల రోజారమణి, భాస్కర్, శశిధర్ రెడ్డి, రవికృష్ణ, సంతోష్ వర్మ, శివప్రసాద్, శివరాం, రవిచైతన్య, భాస్కర్రావు, విజయమోహన్, ప్రవీణ్, సతీష్, మణికంఠ రెడ్డి, సుగుణకర్ రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఓ మౌజయఃచే దివ్య అనుగ్రహాన్ని

# పొందిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 31 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులో గల ఓ మౌజయః ప్రజ్ఞాన క్షేత్రంలో శ్రీ విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పర్వదిన మహోత్సవం సందర్భంగా ఓమౌ జయః మహా గంగా సర్వ మానవ లోక కళ్యాణార్థం మహా రుద్ర చండీ యజ్ఞం 24 గంటలు రెండు రోజుల పాటు నిర్వీరామముగా జరిగింది, పూర్ణాహుతి ఓ మౌజయః మహా గురు శ్రీవారి అనుగ్రహ ప్రవచనం మహాశక్తి పీఠం ఉత్సవ ఊరేగింపు శ్రీ ప్రభు పల్లకి సేవ పురుషోత్త పాంచాంగ సర్వనం భారతీయ సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు నగర సంకీర్తన దివ్య భజన అఖండ దీపారాధన కుంకుమార్చన భరతనాట్యం ప్రత్యేక హారతులు,దివ్య సత్సంగం ప్రత్యేక ముద్ర ధ్యానం పుస్తకాల ఆవిష్కరణ,ఈ కార్యక్రమంలో పాల్గొన్న



భక్తకోటికి ఉచిత అన్నదానం ఉచిత దివ్య ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్కు పరబ్రహ్మ సద్గురు ఓమౌ జయః శాలువా కప్పి దివ్య అనుగ్రహాన్ని అందించారు.సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని ఓమో జయః తో కలిసి ధ్యానం పుస్తకాల ఆవిష్కరణ చేశారు అనంతరం తన నిలువెత్తు చిత్రపటాన్ని ఆది శ్రీనివాస్కు ఓ మౌజయః అందించి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం నర్సయ్య నాయకులు బొప్ప దేవయ్య ఇప్ప పూల లక్ష్మణ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి , పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, నాయకులు వంగ గిరిధర్ రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి బండారి బాల్రెడ్డి, పొన్నాల మల్లారెడ్డి, నంది కిషన్, శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల దేవయ్య , ఏఎంసీ డైరెక్టర్లు పొన్నాల తిరుపతిరెడ్డి , శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చాగౌడ్, అనవేని రవి, మామిళ్ళకిషన్, మేడిశెట్టి రాజశేఖర్ రమేష్, వివిద జిల్లాల నుంచి వివిధ మండలాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ వేడుకలు



**చురకలు విలేకరి, గొల్లపల్లి, మార్చి 31 :** రంజాన్ పర్వదినం పురస్కరించుకొని సోమవారం గొల్లపల్లి మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక ప్రార్థన స్థలాల్లో ముస్లిం సోదరులందరూ హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ ముస్లిం కలిసి ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు హిందువులకు స్వీట్లను పంచారు. చిల్వకోడూరులో ముస్లిముల ప్రాబల్యం ఎక్కువ ఉండడంతో ప్రార్థన స్థలంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## బుగ్గారంలో ఘనంగా రంజాన్ వేడుకలు



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 31 :** బుగ్గారం మండలంలో ముస్లిం సోదరులు ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వహించుకున్నారు. రంజాన్ సందర్భం గా బుగ్గారం, యశ్వంతరావుపేట, వెలుగొండ, గోపులాపూర్ గ్రామాలలో ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మద్దునుర్, శేకల్ల, సిరికొండ గ్రామాల్లో ముస్లిం సోదరులు పండుగను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డి వారి సిబ్బందితో పూర్తిస్థాయి బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎస్సై ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం.డి అబ్దుల్ రహమాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమీర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రహమాన్ ,శేఖల్ల గ్రామ మాజీ ఉప సర్పంచ్ అప్సర్,మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, మెట్ పల్లి, మార్చి 31 :** మెట్ పల్లి మండలంలోని ఆత్మకూరు పద్మశాలి సంఘ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నడికట్ల సత్యనారాయణను ఏకగ్రీవంగా సంఘ సభ్యులు మూడవ సారి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. శాశ్వత గౌరవ అధ్యక్షునిగా బండి గంగాధర్, ఉపాధ్యక్షులుగా గంగుల అంజయ్య, బండి సుధాకర్, ప్రధాన కార్యదర్శి మ్యాస లింబాద్రి, కోశాధికారి మ్యాన ప్రసాద్, సహాయ కార్యదర్శి గుజ్జెటి విజయ్, పంచకమిటి సభ్యులు నడికట్ల రమేష్. చిలివేరి విద్యాసాగర్, బాస నరేందర్, రాపల్లి రవి, గుంటుక రమేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

# పరువు కాదు..కుట్రపూరిత హత్య...

**-సాయి కుమార్ హంతకులను కఠినంగా శిక్షించాలి**
**-కేసు విచారణకి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలి**
**-మృతుని కుటుంబానికి రూ. కోటి ఎక్స్ గ్రేషియో చెల్లించాలి**
**-పౌరహక్కుల, ప్రజా సంఘాల డిమాండ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 31 :** పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో మార్చి 27 న ప్రేమ పేరుతో హత్య కాబడ్డ పూరెళ్ళ సాయి కుమార్ ది పరువు హత్య కాదని, కుట్రపూరితంగా చేసిన హత్యేనని పౌరహక్కుల, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు అన్నారు. హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం మృతుని కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించారు. అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడీ సుదర్శన్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య మాట్లాడుతూ ముప్పిరితోట గౌడ కులంకు చెందిన పూరెళ్ల పరుశరాములు-జ్యోత్స్నల కొడుకు సాయి కుమార్ పదవ తరగతి పూర్తి చేసి డ్రైవర్ గా పనిచేస్తున్నాడని, అదే గ్రామం ముదిరాజ్ కులానికి చెందిన ముత్యం సమత-సదయ్యల కూతురు గత రెండు సంవత్సరాలుగా ప్రేమించు కుంటున్నారని నిజనిర్ధారణ తేలిందని వివరించారు. ఈ ప్రేమ వ్యవహారం ఇరు కుటుంబాల సభ్యులకు, గ్రామసు లకు ముందే తెలుసున్నారు. అమ్మాయి చదువు పూర్తయిన తర్వాత పెళ్లిచేసు కుందాం అని అనుకుంటున్న క్రమంలో ప్రేమ వ్యవహారం, పెళ్లి ఇష్టం లేని అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య, సమత, రంగాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి మేన మామ సిద్ద సారయ్య, అదే గ్రామానికి చెందిన చీకటి మల్లయ్య అతని కొడుకు చీకటి హరీష్ ల ప్రోద్భలంతో హత్యకు కుట్రాపన్నారని పేర్కొన్నారు. స్నేహితుల తో కలిసి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సాయి కుమార్ ను విచక్షణ రహితంగా గొడ్డలితో నరికి చంపారని తమ విచారణలో తేలింద న్నారు. గతంలో రెండు సార్లు సాయి కుమార్ పై దాడి జరిగినా పోలీసులు స్పందించలేదని, హరీష్ కు తన కూతరును ఇచ్చి పెళ్లి జరిపించాలని కుట్రతో సాయి కుమార్ ను చంపారని ఇది ముమ్మాటికీ పరువు హత్య కాదన్నారు. ప్రేమ పేరుతో జరిగిన ఈ హత్యను పౌరహక్కుల సంఘం, విప్లవ రచయితల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్,దళిత లిబరేషన్ ఫ్రంట్ లుగా ప్రజా సంఘాలుగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అమ్మాయి తల్లిదండ్రులు ముత్యం సదయ్య - సమత, మేనమామ సిద్ధ సారయ్య, చీకటి మల్లయ్య, హరీష్ లలో ముగ్గురిని మాత్రమే అరెస్ట్ చేసారని కీలక వ్యక్తులు చీకటి మల్లయ్య, హరీష్ లను ఇంత వరకు అరెస్ట్ చేయలేదని వారు ఆరోపించారు. సమాజంలో ప్రేమ, కులం, మతం పేరుతో జరిగే పరువు హత్యలు, దాడుల నివారణకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలు, యువత, విద్యార్థులలో మార్పు తీసుకురావడం కోసం గ్రామ, మండల, జిల్లా స్థాయి వరకు ప్రజలు, ఉన్నతాధికారులు పోలీసులు, ప్రజాసంఘాలతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఈ సమస్యలపై ప్రజలలో విస్తృత ప్రచారం కల్పించాలని డిమాండ్ చేశారు. అధికార, ప్రతి పక్ష పార్టీలు ఈ ఘటనలకు భాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముప్పిరితోట ఘటనపై సమగ్ర విచారణ జరిపించి హంతకులను కఠినంగా శిక్షించాలని, మిగితా ఇద్దరినీ వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కేసు విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్ట్ ఏర్పాటు చేయాలని, సాయి కుమార్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీపతి రాజగోపాల్, విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య, పౌర హక్కుల సంఘం నాయకులు బొంకూరి లక్ష్మణ్, ఎన్. సత్యనారాయణ, పుట్ట రాజన్న, రెడ్డిరాజుల సంపత్ పాల్గొన్నారు.

# వివిధ రంగాల యాదవులకు ఉగాది అవార్డులు

**-విజయవంతం చేసిన కుల బంధువులకు కృతజ్ఞతలు**
**-అఖిల భారత యాదవ సంఘం నాయకులు**




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 31 :** విశ్వవసు ఉగాది సందర్భంగా అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా నిర్వ హించారు.వివిధ రంగాల విశిష్ఠ సేవలు అందిస్తున్న యాదవులకు ఉగాది అవా ర్డులను అందించి ఘనంగా సన్మానిం చారు. ప్రతిష్టాత్మకంగా అవార్డుల ప్రదానం జరపడమే కాకుండా వైభవం గా కార్యక్రమం విజయవంతం చేసిన పెద్దపల్లి యాదవ కుల భాంధవులం దరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అఖిల భారత యాదవ మహాసభ పెద్ద పల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ చీలా రపు పర్వతాలు యాదవ్, సాంస్కృతిక మహాసభ కన్వీనర్ మంద భాస్కర్ యాదవ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అట్ల సాగర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ తెలిపారు. సోమవారం పెద్దపల్లిలో యాదవ చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో మాట్లాడుతూ హైదరా బాద్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చే సిన అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ప్రధాన కార్య దర్శులు జెకె శేఖర్ యాదవ్, పోచ బోయిన శ్రీహరి యాదవ్, జాతీయ కౌన్సిల్ మెంబెర్స్ సందనవేణి మహేం దర్ యాదవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి సహకరించిన చిలారపు పర్వతాలు యాదవ్, గంట రాములు యాదవ్, దారవేణి పోచం యాదవ్,నర్ల రమేష్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. సమిష్టి కృషితో అవార్డుల ప్రదానం, ఉగాది వేడుకలు, పంచాంగ శ్రవణం, భాక్షాలు, ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని యాదవులు ఐక్యత చాటి విజయవంతం చేశారని కొనియాడారు.గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం,యోప,మహిళ సంఘం, గ్రాడ్యు యేట్ అసోసియేషన్,యువజన విభా గం, విద్యార్థి విభాగం, అన్ని మండలాల అధ్యక్షులందరికి పేరుపేరునా ధన్య వాదాలు తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించి ఐక్యత ముందుకు సాగుదామని అన్నారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాసరావు



చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 31 : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నుస్తులాపూర్ గ్రామంలోని మజీద్ లో మక్కా మజీద్ ప్రెసిడెంట్ సయ్యద్అలియుద్దీన్ అహ్మద్ గారీ కి ముస్లిం పెద్దలకు సోదరీ సోదరీమణులను కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ నాయకులు తిమ్మాపూర్ మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోగురి నరసింహారెడ్డి కో ఆప్షన్స్ సభ్యుడు తాజుద్దీన్, నిస్సార్,రఫిక్, షన్, సద్దాం,నేహాల్ బాబాయ్, రావుల కృష్ణ గౌడ్,గుంటి మధుకర్, వరాల అనిల్, కొంగల సతీష్, సాగర్,రమేష్ చింటూ,బుర్ర వెంకటేష్ గౌడ్,సందీప్ , సయ్యద్ షౌకత్ అలీ బాబు పటేల్ నిహాల్ హుస్సేన్ జుబీర్ జమీల్ జునేద్ మీరు మమ్మద్ సోహెల్ తాజముల్, ఇబ్రహీం సత్తార్షానునజీర్ యూనిస్ బాబాయ్ తాజుద్దీన్ మొయిబ్సాజిద్ కాసిం సయ్యద్ హుస్సేన్ ఇస్మాయిల్ కులస్తులు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏ పని చేసిన మనస్ఫూర్తిగా చేయాలి

**-వరల్డ్ హెవీ వెయిట్ ఛాంపియన్,రెజ్లర్ గ్రేట్ కాలీ**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 31 :** కరీంనగర్ జిల్లా అలుగునూర్ లో రెయాన్స్ హెూటల్ మేనేజ్మెంట్ కళాశాలను ఆయన ఆదివారం ప్రారంభిం చారు.రేయాన్స్ హెూటల్ మేనేజ్ కళాశాల ప్రారంభోత్సవం అనంతరం ఖాలీ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పనిలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఎలాంటి పని నైనా కసితో నేర్చుకుని పైకి రావాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల కోసం చూడకుండా, ప్రైవేట్ సెక్టార్లలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అలాగే హెూటల్ మేనేజ్మెంట్లో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. దేశ విదేశాల్లో హెూటల్ మేనేజ్మెంట్ కి మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. రీల్ లైఫ్ కి, రియల్ లైఫ్ కి చాలా తేడా ఉంటుందని, ప్రతి ఒక్కరు ప్రాక్టికల్ గా పని చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు కష్టపడి పైకి రావాలని, తల్లిదండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. హెూటల్ మేనేజ్మెంట్ పూర్తిచేసుకుని ఉన్నవారికి తాను తన హెూటల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఖాలీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెయన్స్ కాలేజ్ చైర్మన్ మహేందర్ ప్రిన్సిపాల్ అనూష్ రెడ్డి పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి తీవ్రగాయాలు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 31 :** వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు మ్యాడగోని మొగిలి (55) ఉదయం వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు జారి కింద పడి తీవ్రమైన గాయాల పాలయ్యారు. చికిత్స నిమిత్తం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోవడం జరిగింది.గీత వృత్తి పైన ఆధారపడి జీవించే ఒక నిరుపేద గౌడ కుటుంబానికి చెందిన వ్యక్తి కాబట్టి చెట్లు ఎక్కలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి కుటుంబ పోషణ కొరకు ప్రభుత్వమే ఆర్థిక సహాయం, ఎక్స్గ్రేషియా ఇవ్వాలని వీణవంక సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా రంజాన్ వేడుకలు

**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట మార్చి 31 :** రంజాన్ పండగను ముస్లింలు ఎల్లారెడ్డిపేట మండల వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు.నూతన దుస్తులు ధరించి చిన్నా పెద్దా తేడా లేకుండా ఈద్గాలు, మసీదులకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం గతించిన తమ కుటుంబ సభ్యుల సమాధుల వద్దకు వెళ్లి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు.మండలంలోని ఎల్లారెడ్డిపేట రాచర్ల బొప్పాపూర్, గొల్లపల్లి వెంకటాపూర్ నారాయణపూర్ గ్రామాలలో ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు



వంగ గిరిధర్ రెడ్డి పందిళ్ళ లింగం గౌడ్, బండారి బాల్రెడ్డి ,మండే శ్రీనివాస్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఎల్లారెడ్డిపేట సింగల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి సెస్ డైరెక్టర్ కృష్ణ హరి మాజీ జెడ్పిటిసి సభ్యులు చిట్టి లక్ష్మణరావు ఏఎంసీ మాజీ చైర్మన్లు గుల్లపల్లి



నరసింహారెడ్డి అందె సుభాష్, కొండ రమేష్ గౌడ్, లు ముస్లింలు ప్రతినిధులు డాక్టర్ హైమద్, అక్బర్ షరీఫ్,ఎండి లతీఫ్ భాషా భాయ్, రంజాన్ భాయ్,అజ్జు బాయ్ షాదుల్, రజాక్ సత్తార్,నవాబు,అఫ్జల్, గురిమియా, షాదుల్లా బాయి,మజీద్ , జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు చాంద్బాషా మండల్ కోఆప్షన్ సభ్యులు జబ్బర్ హసన్ బాయ్, ఇలియాస్ బాబాలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.హిందూ ముస్లిం భాయ్‌భాయ్ అంటూ అలింగణం చేసుకొని రంజాన్ ముబారక్ తెలుపుకున్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రఫిక్ ఇంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల కు షమీయా స్వీట్ విందునిచ్చారు.వివిధ పార్టీ లకు చెందిన నాయకులను ముస్లీంలు తమతమ ఇండ్లకు రంజాన్ సందర్భంగా ఆహ్వానించి వింధు ఇచ్చారు.

## ఘనంగా పాత్రికేయుని జన్మదిన వేడుకలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 31 :** కమాన్ పూర్ మండల పాత్రికేయుడు నవీన్ పటేల్ జన్మదిన వేడుకలు కమాన్పూర్ మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదిన సందర్భంగా మిత్రులు తోటి పాతికేయుడు జబ్బర్ ఖాన్ ఆపిల్ కిడ్స్ ప్రిన్సిపాల్ చదువు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం జరిగింది. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనావేన కొండయ్య, మట్ట రమేష్, మీడగొని శేఖర్, మల్యాల నరేష్, మేడకొని సాయి, చిప్పకుర్తి అరుణ్, జంగేపల్లి అనిల్, గేల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఫ్లెక్సీకి పాలాభిషేకం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 31 :** మానకొండూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని పేర్కొంటూ కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తో పాటు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. అలుగునూర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. రమణారెడ్డి మాట్లాడుతూ, బెజ్జంకిలో వ్యవసాయ కళాశాలను ఏర్పాటు చేయడమే కాకుండా.. నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు ఎమ్మెల్యే కవ్వంపల్లి తీసుకొస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు సహకరిస్తున్న జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నంకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాము రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి నరేందర్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తమ్మనవేణి రమేశ్, డీసీసీ ఆఫీస్ ఇన్చార్జి గోపు మల్లారెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు రెడ్డిగాని రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తొర్తి అరవింద్, నాయకులు సింగం శ్రీనివాస్, సిగిరినేని కొండాల్ రావు, మాచర్ల అంజయ్య, పురంశెట్టి అనోహర్, కంది అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

### సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలపై


# ఢిల్లీలో జాతీయ కమీషన్‌కు వినతి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 31 :** ఢిల్లీలోని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మరియు జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ కార్యాలయాలలో గౌరవనీయులైన నేషనల్ ఎస్టి కమిషన్ మెంబర్ శ్రీ జాటోత్ హుస్సేన్ ని మరియు నేషనల్ ఎస్సి కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచందర్ ని కలిసి సింగరేణిలో దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా గత మూడు సంవత్సరాల నుంచి సింగరేణిలో రోస్టర్ రిజిస్టర్లు తనిఖీ చేయకపోవడం గురించి, జీవో నంబర్ 2 ప్రకారం ప్రమోషన్లలో రిజర్వేషన్ కు సంబంధించిన "అడిక్వసి" అనే నిబంధన వల్ల జరుగుతున్న నష్టం




గురించి, జీవో నెంబర్ 34 ప్రకారం ఉద్యోగం రావాల్సిన వారికి జరుగుతున్న అన్యాయం గురించి మరియు అనేకమంది గిరిజన ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల గురించి చర్చించడం జరిగింది. ప్రతి సంవత్సరం సింగరేణి ఏర్పాటు చేసిన కమిటీలు రోస్టర్ రిజిస్టర్ ల పేరుతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాలలో ఆన్ డ్యూటీ మీద తిరిగి తమ సొంత అజెండాను అమలు పరచడం తప్ప యాజమాన్యం నిర్దేశించినట్లుగా సింగరేణిలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఖాళీల పై రిపోర్టు సమర్పించకుండా లక్షల రూపాయలను టీఏడీఏ ల రూపంలో దుర్వినియోగం చేస్తూ దళిత గిరిజన ఉద్యోగులకు తీరని ద్రోహం చేస్తున్న విషయాన్ని సభ్యులకు కూలంకషంగా వివరించడం జరిగింది. సింగరేణి లో కొంతమంది అధికారులు కూడా విభజించు పాలించు అనే పద్ధతి న ఎస్సీ అసోసియేషన్ లో మరియు ఎస్టీ అసోసియేషన్ లో వారికి నచ్చిన గ్రూపును మాత్రమే ప్రోత్సహిస్తూ సింగరేణి సిఎండికి కూడా తెలియకుండా దళిత గిరిజన ఉద్యోగుల రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న విషయాన్ని కూడా వారి ముందు ప్రస్తావించడం జరిగింది.దీనిపై స్పందించిన ఇద్దరు మెంబర్లు అతి త్వరలో ఢిల్లీలో హియరింగ్ ఏర్పాటు చేసి సింగరేణి యాజమాన్యాన్ని పిలిపించి సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని గోళ్ళ రమేష్, సూపరిం డెంట్ ఇంజనీర్ గౌరవ అధ్యక్షుడు, బానోత్ కర్ణ, డీజీఎం (ఫారెస్ట్రీ)అధ్యక్షుడు,తెలిపారు.

# ఇద్గాల వద్ద ప్రత్యేక ప్రార్తనలు చేసిన ముస్లిం సోదరులు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , మార్చ్ 31 :** మెట్ పల్లి రంజాన్ పండుగ (ఈదుల్ ఫితర్) వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.మెట్ పల్లి వెంకట్రావు పేట్ ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.పట్టణ ప్రాంతాల నుంచి మొదలుకొని గ్రామ స్థాయి వరకు ముస్లింలు వారి వారి స్థానిక ఈద్గాలు, మజీదుల్లో పెద్ద ఎత్తున ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈద్ ముబారక్ అంటూ ఒకరిని ఒకరు కలుసుకున్నారు మరియు వివిధ పార్టీ నాయకులు ఇదిగా దగ్గరకు వచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.





## ఖుతుబ్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన సుజిత్ రావు



**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 31 :** పర్వదినం సందర్భంగా టీపీసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాష, పాత్రికేయుడు మహ్మద్ అజీమ్ లకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఖుతుబోద్దిన్ నివాసానికి వెళ్లి పండగ సంబరాలలో పాల్గొన్నారు. ముజీబ్ రహీముద్దీన్ రిజ్వాన్ అన్ను ఆబుజర్ వారితో పాటు రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్,మల్లాపూర్ మండల ఫిషర్మన్ అధ్యక్షులు రొడ్డ రాజు, వెంకట గిరి,బైండ్ల శ్రీకాంత్,కోరే రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సాంప్రదాయ రీతిలో ఈద్-ఉల్-ఫితర్

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలో సోమ వారం ఈద్-ఉల్-ఫితర్ (రంజాన్) వేడుకలు ఘనంగా, వైభవో పేతంగా జరిగాయి. పవిత్ర పర్వదినాన ముస్లిం సోదరులు సంప్రదాయ రీతిలో రంజాన్ పండుగ జరుపుకు న్నారు. దాన ధర్మాది సత్కర్మ లనాచరించి,జామా మసీదు షాహీ ఇమాం అజీముల్లాబేగ్, హాఫీజ్ అహ్మద్, అన్వర్ ఖాన్, అజ్మత్ ఆలీ, జహంగీర్, ఆధ్వర్యంలో, వేల సంఖ్యలో సామూహిక ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. ఈ సందర్భంగా విజ్ఞులు, అనుభవజ్ఞులైన ముస్లిం పెద్దలు ఖురాన్ లో పేర్కొన్న ఆచారాలను, నియమాలను, మహ్మద్ ప్రవక్త బోధనలను సోదాహరణంగా వివరించారు. పేదవారు సైతం పండగ ఆనందాన్ని పంచుకోవడానికి వీలుగా



జకాత్ పేరున ఈద్గా వద్ద దాన ధర్మాలను ఆచరించారు. ధర్మపురి సి.ఐ. రాం నరసింహా రెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందో బస్తు నిర్వహించారు. మున్సి పాలిటీ ఆధ్వర్యంలో టెంట్లు, త్రాగునీరు ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నూతన వస్త్ర ధారులై, సుగంధ ద్రవ్యాలంకృతులై, సురుచికరమైన సేమ్యాతో పాటు ప్రత్యేక వంటలను తయారు చేసి మిత్రులను, బంధువు లను, ఇండ్లకు ఆహ్వానించి, విందు లారగింప చేశారు. ఆనందోత్సాహాల మధ్య హిందూ, ముస్లిం సోదరులంతా పరస్పరం పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దినేష్, ముస్లిం నాయకులు అలీం, ఇక్రం, నజర్ అలీ, యూనస్, అజ్మత్ అలీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను

# ముస్లింలందరూ ఆనందంగా జరుపుకోవాలి

**-అల్లా దీవెనలను అందుకోవాలి**

**-గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక**

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**-ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు**

**చురకలు విలేఖరి,కరీంనగర్ మార్చి 31 :**ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, తద్వారా అల్లా దీవెనలను అందరూ అందుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆకాంక్షించారు. సోమవారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు రాజేందర్ రావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని కోరారు. నెల రోజుల పాటు జరిగిన రంజాన్ ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలు, పేదలకు సంతర్పణ కార్యాలు గొప్ప ఆధ్యాత్మిక వాతావారణాన్ని నింపాయన్నారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. రంజాన్ మాసంలో ఉపవాసం, దైవ ప్రార్థనలు.. క్రమశిక్షణతో కూడిన జీవనశైలిని, ఆధ్యాత్మికతను పెంపొందిస్తాయని తెలిపారు. మైనార్టీలు రాబోయే రోజుల్లో మరింత ఉన్నత లక్ష్యాలను సాధించేలా అన్నిరంగాల్లో ముందుకెళ్లాలని సూచించారు.ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు. గంగా జమునా తెహజీబ్ కు తెలంగాణ ప్రతీక అని, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రాధాన్యమిస్తున్నా రని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్నదని గుర్తు చేశారు. సర్కారు మైనార్టీల ఆర్థికాభ్యు న్నతికి ప్రత్యేకంగా కృషి చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ ఫలాలు అందేలా



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. మైనారిటీల అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలు, ప్రగతి కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని, వారి అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ నిరంతర పాటుపడుతున్నదని రాజేందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న ముస్లిం మైనారిటీ అభివృద్ధి మోడల్‌ను దేశవ్యాప్తంగా ఆకర్షిస్తున్నదని వివరించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలంతా కలిసిమెలిసి సుఖ సంతోషాలతో జీవించేలా అల్లా ఆశీర్వాదాలుండాలని వెలిచాల రాజేందర్ రావు ప్రార్థించారు.

## బాధితుడి వైద్య ఖర్చులకు 1.27 లక్షల దాతల సాయం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

రోడ్డు ప్రమాదానికి గురై మంచానికి పరిమితమైన ఓ నిరుపేద బాధితుడికి వైద్యం కోసం ఫేస్ బుక్ మిత్రులు 1.27 లక్షలు సాయం అందించి, అండగా నిలిచారు. హైదరాబాదులో నివాసం ఉంటున్న చిత్తూరు జిల్లా కేంద్రానికి చెందిన కొన నిరంజన్ బాబు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ లో అటెండర్ గా పనిచేస్తూ చిరు వేతనంతో జీవనం



సాగిస్తున్నాడు.జనవరి నెలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అవడంతో పాటు వెన్నుముకకు తీవ్ర గాయమై మంచానికే పరిమితమయ్యాడు. వైద్య ఖర్చుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, విషయం తెలుసుకున్న ధర్మపురికి చెందిన సామాజిక సేవకుడు రేణికుంట రమేష్ స్పందించి మార్చ్ 3న ఫేస్ బుక్ లో పోస్ట్ చేసి సాయం చేయాలని కోరాడు. ఎన్నారైలు, ఇతర దాతలు బాధితుడి బ్యాంకు ఖాతాకు 1.27 లక్షలు విరాళాలు అందించారు. దాతల విరాళాలతో వైద్య సేవలు కొనసాగుతున్నాయి.

## పాముకాటుతో రైతు మృతి

**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ మార్చి 31 :** పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కొమ్మెర నరసింహారెడ్డి (57) అనే రైతు వ్యవసాయ బావి వద్దకు వెళ్లారు..తనకున్న కొద్దిపాటి భూమి లో వరి నాటు వేసాడు,



సాయంత్రం పొలం తిరుగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పాముకాటుకు గురయ్యారు. గమనించిన పక్క రైతు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా, వెంటనే 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మార్గమధ్యంలో మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా రాజేశ్వర్ రెడ్డి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 31:** తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల ఫలితాలు వెల్లడించారు. హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఉపాధ్యక్షునిగా జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది జి.రాజేశ్వర్ రెడ్డి ఘన విజయం సాధించారు. కాగా రాజేశ్వర్ రెడ్డి హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికల్లో 1176



ఓట్లు సాధించి విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలు

**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి 31 :** పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో పవిత్ర రంజాన్ పర్వదిన వేడుకలను సోమవారం ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు,ఈ సందర్భంగా పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లింలందరూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు,ముస్లిం మత గురువులు రంజాన్ పండుగ సందర్భంగా పండుగ ప్రాముఖ్యతను,విశిష్టతను



వివరించారు,ఖురాన్ లో చెప్పిన విషయాలను తూచా తప్పకుండా ప్రతి ముస్లిం పాటించాలన్నారు, శాంతి యుతంగా జీవించాలని,పేదలకు సాయం చేయాలని ప్రజలందరూ ధనిక పేద తేడా లేకుండా పండుగ జరుపుకోవాలని తెలిపారు,ప్రార్థనల అనంతరం చిన్న పెద్ద తేడా లేకుండా ముస్లింలు ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు, అనంతరం పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు చేసారు.ఈ సందర్భంగా జామే మస్జిద్ ఈద్గా & మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్



మాట్లాడుతూ నగర పంచాయతీ ఆధ్వర్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా షామియాన, సౌండ్ సిస్టం,వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసినందుకు నగర పంచాయతీ కమిషనర్ సమ్మయ్య గారికి మరియు సిబ్బందికి,పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి కు మరియు సిఐ తిరుమల్ గౌడ్ మరియు పోలీసు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఈద్గాలోని ప్రత్యేక ప్రార్థనలలో మత గురువు ముఫ్తీ షాకీర్,జామే మసీద్ ప్రధాన కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు,ఏక్ మినార్, మక్కా మసీద్,మజీద్-ఎ-బషీర్,మస్జిద్-ఎ-కౌసర్, మస్జిద్-ఎ-అమర్ అధ్యక్షులు,ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్

- ◆దేశాన్ని మతతత్వ శక్తులతో కాపాడుకోవాలి
- ◆ధర్మం.. రాజకీయం వేరు కాదు.. ఇస్లాం నాయకత్వ లక్షణాలను నేర్పింది
- ◆సాలెహ్ నగర్ ఈద్గాలో పెద్ద ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఈదుల్ ఫితర్ సందేశం
- ◆ఈద్-ఉల్-ఫితర్ పండుగ నమాజ్ కు వేలాదిగా హాజరైన ముస్లింలు







**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 31 :** జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్ మాసం అని, మానవీయ విలువలకు తిలోదాకాలిచ్చిన వారికి, రమజాన్ మాసంలో గడిపే జీవన విధానం చక్కటి ఉదాహరణ అని కరీంనగర్ ఈద్గా పెద్ద గురువు, ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. సోమవారం నగరంలోని రేకుర్తి సాలెహ్ నగర్ ఈద్గాలో ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి ముఫ్తి ఘియాస్ మొహియొద్దీన్ ఈద్-ఉల్-ఫితర్ సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని దేశాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కంకర బద్ధులై కృషి చేయాలని కోరారు. మతతత్వ శక్తులతో దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు ధర్మం రాజకీయం వేరు కాదని ప్రతి ఒక్కటి ధర్మంతో ముడిపడి ఉందని గుర్తు చేశారు ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వం ఈ దేశ ఔన్నత్యం అని కానీ ఇక్కడ ఒక వర్గం వారికి పెద్దపీట వేస్తూ మైనారిటీలను అణగదొక్కే కుట్రలు చేస్తున్నారని న్యాయస్థానాలను సైతం లెక్కచేయకుండా పాలకుల వ్యవహార శైలి ఉందని, ఇది ప్రజాస్వామ్యం వ్యవస్థకు మాయని మచ్చగా మిగిలిపోతుందని అభివర్ణించారు. భారతదేశం సకల కులాల మతాల ఆచార వ్యవహార సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమని ప్రపంచంలో ఆదర్శవంతమైనటువంటి ఈ దేశాన్ని ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థను అనగదొక్కేందుకు కేవలం ఒక వర్గం యొక్క ఓట్లు పొందడం కోసం కులాల వారిగా మతాలవారీగా ప్రాంతాలవారీగా విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు ఎటువంటి కుహానా వాదులకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలని సెక్యులర్ వాదులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ముస్లింలు జరుపుకునే 'ఈద్'కి రంజాన్ మాసంతో సంబంధం ఉండటం వల్ల ఈ పండుగ అదే పేరుతో ప్రసిద్ధికెక్కింది. నిజానికి రమజాన్ అన్నది సంవత్సరంలోని పన్నెండు నెలల్లో తొమ్మిదవ నెల పేరు. దీనికింతటి ప్రత్యేకత రావడానికి కొన్ని కారణాలున్నాయి. సర్వ మానవాళికి మార్గదర్శక గ్రంథమైన పవిత్ర ఖురాన్ రమజాన్ మాసంలోనే అవతరించింది. మానవజాతికి జ్ఞానకాంతిని ప్రసాదించే దివ్యజ్యోతి రమజాన్ మాసంలో అవతరించిన కారణంగానే ఈ మాసానికి ఇంతటి గౌరవం, ఘనత, పవిత్రత ప్రాప్తమయ్యాయి. మానవుల శారీరక, మానసిక, ఆధ్యాత్మిక వికాసానికి అద్భుతంగా ఉపకరించే 'రోజా' అనే ఉపవాస వ్రతాన్ని కూడా దైవం ఈ నెలలోనే విధిగా చేశాడు.ఇది జనహృదయాల్లో భయభక్తులు జనింపజేసి, మానవీయ విలువలను, సుగుణాలను పెంపొందిస్తుంది. పాపకార్యాలు, దుర్మార్గాల వైపుకు మనసు పోకుండా కాపాడుతుంది. ఉపవాసం వల్ల సహనశక్తి పెరుగుతుంది. జాలి, దయ, కరుణ, త్యాగం, పరోపకారం లాంటి సద్గుణాలు అలవడతాయి. స్థితిపరులు ఉపవాసం పాటిస్తే, పేదసాదల ఆకలి బాధను వారు అనుభవపూర్వకంగా తెలుసుకోగలుగుతారు. ఇలా మరెన్నో మానవీయ, నైతిక సుగుణాలను



మానవుల్లో పెంపొందింపజేసే ఏర్పాటును చేసిన విశ్వప్రభువుకు కృతజ్ఞతగా నెల రోజుల ఉపవాసాలను ముగించి షవ్వాల్ మొదటి తేదీన ఈద్ జరుపుకుంటారన్నారు.దేవుని మన్నింపు లభించే మహత్తర శుభదినం ఈద్. తప్పులు, పొరపాట్లకు క్షమాపణ కోరుకునే రోజు ఈద్. జరిగిన తప్పుల పట్ల సిగ్గుపడుతూ, ఇకముందు తప్పులు చేయం అని, దైవమార్గంపై స్థిరంగా ఉంటామని సంకల్పం చెప్పుకునే రోజు ఈద్. కనుక దేహంలో ప్రాణం ఉండగానే దైవం ఇచ్చిన సదవకాశాన్ని వినియోగించుకొని సన్మార్గం వైపు మరలాలి. ఒక విషయం సత్యమని తెలిసినా దానికనుగుణంగా తమ జీవితాలను మలచుకోడానికి చాలామంది ముందుకు రారన్నారు.ఇదే మానవుల బలహీనత. దీన్ని అధిగమించడంలోనే విజ్ఞత, వివేకం దాగి ఉన్నాయి. పుట్టిన ప్రతి మనిషీ గిట్టక తప్పదన్న విషయం ఎంత సత్యమో, ఈ అశాశ్విత దేహం నుండి ఆత్మ ఎప్పుడు వీడిపోతుందో ఎవరికీ తెలియదన్నదికూడా అంతే సత్యం. అందుకే ఈ ఆత్మజ్యోతి ఆరిపోకముందే జాగృతమై దైవం వైపు మరలాలి. జరిగిపోయిన తప్పుల్ని సవరించుకొని రుజుమార్గం పైకిరావాలి. మనం తెలిసీ తెలియక చేసిన పాపాలను క్షమించడానికి దేవుడు సిద్ధంగా ఉన్నాడన్నారు.పవిత్ర రమజాన్ దీనికి చక్కని అవకాశం కల్పించింది. ఈ నెల్లాళ్ళూ ఎంతటి నియమ నిష్టలతో గడిపారో ఇకముందు కూడా ఇదే స్ఫూర్తి కొనసాగిస్తామని ప్రతిన బూనాలి. ఈద్ పర్వదినం సందర్భంగా ఇలాంటి దృఢ సంకల్పం చెప్పుకుంటే అది నిజమైన పండుగ రోజు అవుతుంది. జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిసే శుభదినం అవుతుంది. ఒకవేళ ఈవిషయాలపట్ల శ్రద్ధ వహించక పోతే ఈద్ సౌభాగ్యానికి దూరమయ్యే ప్రమాదం కూడా ఉంది. కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దైవానికి కృతజ్ఞతలు చెల్లిస్తూ పవిత్ర జీవితం గడిపే ప్రయత్నం చెయ్యాలని సూచించారు.వ్యాధుల బారినుండి, అప్పుల బారినుండి, శత్రువుల బారినుండి,కరువుకాటకాల నుండి, దారిద్ర్యం నుండి తమను, దేశాన్ని, యావత్ భూప్రపంచాన్ని రక్షించమని, ముఖ్యంగా కరోనా మహమ్మారి నుండి మానవాళినంతటినీ కాపాడమని విశ్వప్రభువును వేడుకోవాలి. స్నేహితులు, బంధువులు, ఇరుగు పొరుగు, పరిచితులు, అపరిచితులందరితో సంతోషాన్ని పంచుకోవాలి. 'ఈద్ ముబారక్' అంటూ శుభాకాంక్షలు తెలుపుకోవాలన్నారు. పండుగ పరమార్థాన్ని అవగాహన చేసుకుంటే రమజాన్ ఆరాధనల ఆశయం నెరవేరుతుంది. భావి జీవితాలు సుఖసంతోషాలతో గడిచిపోతాయి. సమాజంలో శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయి. ఒక చక్కని సుందర సమాజం ఆవిష్కృతమవుతుంది. పండుగ పంచిన మంచి మానవ జీవితాల్లో చివరి శ్వాస వరకూ గుబాళించాలని మనసారా కోరుకుందామని సందేశం ఇచ్చారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు.

# పిల్లలలో పఠనాసక్తిని పెంచాలి

## -ఏప్రిల్ 2...అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

డెన్మార్క్ దేశానికి చెందిన ప్రఖ్యాత బాల సాహిత్య రచయిత హాన్స్ క్రిస్టియన్ ఆండర్సన్ 2 ఏప్రిల్ 1805 న జన్మించాడు. ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 2 ను అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవంగా ఇంటర్నేషనల్ బోర్డ్ ఆన్ బుక్స్ ఫర్ యంగ్ పీపుల్ అనే స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తోంది. 1967 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 2 వ తేదీన అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపు కుంటున్నారు.పిల్లల్లో పఠనాసక్తిని కలిగించడం, పెంపొందించడం, పిల్లలతో బాటు పెద్దల్ని కూడా బాల సాహిత్యం వైపు ఆకర్షించడం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.చినిగిన చొక్కా అయినా తొడుక్కో...కానీ ఓ మంచి పుస్తకం కొనుక్కో. ఓ మంచి పుస్తకం స్నేహితుడితో సమానం.ఓ మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది' అని కందుకూరి ?వీరేశలింగం పంతులు చెప్పిన మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మారుమ్రోగుతూనే ఉంటాయి.కాలం ఎంతగా మారినా పుస్తక ప్రియులకు కొదవేలేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ ఇతరములు ఎన్ని దరిజేరుతున్నా,పుస్తకం విలువ మాత్రం చెక్కుచెదర లేదు.మానవ మేధస్సును, విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతగానో దోహద పడుతున్నాయి. ఒక్కసారి విజ్ఞాన సముపార్జన తృష్ణ మొదలైంది అంటే, తుదివరకు అది మనిషి జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. నిత్య నూతన విజ్ఞానాన్ని అందించేది పుస్తకం.అక్షరరూపం దాల్చిన ఒకే ఒక సిరాచుక్క లక్ష మెదళ్ళకు కదలిక అని ఆర్యోక్తి. అక్షరం ఒక శక్తివంతమైన ఆయుధం. మానవుని భావనా తరంగాలు ఇతరులు స్పష్టంగా చదువ గలిగే ఒక కెమెరా దృశ్యాలు. మనిషి తన ఆలోచనలను గ్రంథ రూపంలోకి తెస్తే, తన తరువాతి కాలంలోనూ చదువగలిగే సాధనం అక్షరం. మనిషి అయు ప్రమాణం వందేళ్ళయితే, గ్రంథ ఆయుప్రమాణం అనంతం. ఆ కారణంగానే హిందూ ధర్మంలో గ్రంథాన్ని సరస్వతి రూపంగా భావిస్తూ, గ్రంథ పూజను పుస్తకాల (సర స్వతి) పండుగ పేరుతో శరన్నవరాత్రులలో నిర్వహించే ఆచారం కొనసాగు తున్నది. గ్రంథం పొరపాటున కాలికి తగిలితే, కళ్ళకు అద్దుకునే సత్సంప్రదాయం భారతావనిలో ఉంది.గ్రంథానికి వయసు అనేది లేదు. అపౌరుషేయాలని భావించే వేదాలు మొదలుకుని, 2300 ఏళ్ళ క్రితం కౌటిల్యుడు అర్థశాస్త్రం, అనంతరం పాణిని 'అష్టాధ్యాయి పతంజలి 'యోగశాస్త్రం', భరతముని 'నాట్యశాస్త్రం హాలుని 'గాథా సప్తశతి' ఇలా ప్రాచీన గ్రంథాలెన్నో ప్రపంచ సాహిత్యాకాశాన ధ్వజాలలాగ రెపరెపలాడే కీర్తి సంకేతాలుగా నిలుస్తున్నాయి. అలెగ్జాండర్ ప్రపంచ విజేత కావా లనే తలంపులో భాగంగా, భారత దేశాన్ని జయించడా నికి వచ్చిన సందర్భంగా ఆయన గురువైన అరిస్టాటిల్ మన దేశ తత్వ సాహిత్యాన్ని తెరిగి వచ్చేపుడు తెమ్మన్నాడు. బుద్ధ బోధన గ్రంథాలు, విదేశీ యాత్రికల సందర్శనలకు హేతువులైనాయి. చైనా, టిబెట్, అఫ్ఘనిస్థాన్, మంగోలియా దేశీయులు భారత సందర్శనతో పాటు, ఇక్కడి బౌద్ధ సాహిత్య మూల, అనువాద రూపాలలో తీసుకెళ్ళారు. అక్షరం కనుగొన బడడానికి ముందు వేద వాఙ్మయం శ్రుత సాహిత్యంగా ఉండేది. శృతం లిఖితం కావడం మానవ సంస్కతీ వికాస పరిణామాల క్రమంలో ముఖ్య ఘట్టం. వేదాలు, బ్రాహ్మణాలు, అరణ్యకాలు, ఉపనిషత్తులు, పురాణాలు ప్రస్తాన త్రయం, భారత భాగవత రామాయణాలు ఉప పురాణాలు, స్మృతి గ్రంథాలు, భారతీయ కథా సాహిత్యం గ్రంథ రూపం సంతరించు కున్నాక, ప్రపం చంలో ఏజాతీ, ఏదేశం, భారత దేశానికి సాటి రావని సర్వ ప్రపంచానికి ద్యోతకమైంది. భారతీయ సంస్కృతిని చాటిచెప్పే గొప్ప మాధ్యమం గ్రంథం. ప్రాచీన తాళపత్ర గ్రంథాలు నలంద, తక్షశిల తది తర విశ్వ విద్యాలయాలలో భద్రపరచ బడి, కొన్ని విదేశీ, విమతాల దాడులలో నశించాయి.మానవుని ఈర్ష్య, అసూయ, కుత్సిత బుద్ధి కారణాలుగా మానవ మేధ చాలాసార్లు మాడి మసి బొగ్గయింది. నేపాల్ విశ్వ విద్యాలయ గ్రంథాలయ భవనం ముందు యాభై వేల సంస్కృత అపురూప గ్రంథాలు తీవ్రవాదుల దాష్టీకానికి బలైన సంఘటన ఈ శతాబ్దపు విశాద ఘటన. ముద్రణా యంత్రాలు వచ్చాక, ప్రతుల ప్రచురణ సులభమైంది. ఒకేసారి ఒక గ్రంథ వందలాది ప్రతులు సిద్ధ మయ్యే సౌలభ్యం ఏర్పడింది. అంతకు ముందు రాజాస్థానాలలో ప్రతులు తయారు చేసే ఉద్యోగులు ఉండే వారు. అనేకానేక శాస్త్ర గ్రంథాలు, సృజనాత్మక సాహితీ గ్రంథాలు, ఆధ్యాత్మికాంశాలు, చరిత్ర, వివిధ విద్యలు, రూపాలు, మానసి కోల్లాస ప్రధానాలు, ఒకటే మిటి... వేలాది అంశాలు, లక్షలాది గ్రంథాలు, కోట్లాది పాఠకులు నిత్యం దర్శనాలుగా ఉండడాన్ని చూస్తూనే ఉన్నాం.